ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 19-8-2025 సంపుటి : 1 సంచిక :67 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-



## తాడిపత్రిలో హైటెన్షన్!

- హైకోర్టు ఉత్తర్వుల మేరకు బయలుదేరిన పెద్దారెడ్డి
- నారాయణరెడ్డిపల్లి వద్ద అడ్డుకున్న పోలీసులు
- హైకోర్టులో పోలీసుల లంచ్ మోషన్ పిటిషన్



## కృష్ణాష్టమి వేడుకల్లో తీవ్ర విషాదం

వేళ నగరంలో తీవ్ర విషాదం నెలకొన్నది. తెలంగాణలోని మేడ్చల్ జిల్లా రామంతాపూర్ పరిధి గోకుల్నగర్ లో నిన్న శోభాయాత్ర నిర్వహించగా విద్యుదాఘాతానికి గురై ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో రథాన్ని తీసుకెళ్లే వాహనం ఆగిపోవడంతో పలువురు నెట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యుత్ తీగలు రథానికి తాకడంతో షార్ట్ సర్క్యూట్ అయి కృష్ణ అలియాస్ డైమండ్ యాదవ్(21),శ్రీకాంత్రెడ్డి(35), సురేశ్ యాదవ్(34), రుద్ర వికాస్ (39), రాజేంద్రరెడ్డి (45) అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి.

## లోతట్టు ప్రాంతాల్లో తక్షణ చర్యలు

### మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశం



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లు అప్రమ త్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేప ట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ఆయన మున్సిపల్ కమిషనర్లకు ఇవాళ ఆదేశాలు జారీ చేశారు. జన జీవనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా అవసరమైన యంత్రాలు ఏర్పాటు చేసి బయటకు తర లించాలని ఆదేశించారు. విజయవాడలో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలి అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఏపీలో డేటా సిటీకి సహకరించండి

### ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి
### విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్తో భేటీ

ఏపీ నుంచి ఉద్యోగాల కోసం ఇతరదేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు కేంద్రం సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రా నిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తో ఇవాళ ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో డేటా సిటీ అభివృద్ధితో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందన్నారు. దీని ఏర్పాటుకు సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.



## ఏపీకి వాయు'గండం'

### అల్పపీడనం బలపడే అవకాశం

**కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు**
**పలు జిల్లాలకు రెడ్ అలర్ట్**
**రేపు తీరం దాటే అవకాశం**

రాష్ట్రానికి వాయుగండం పొంచి ఉంది. బంగాళాఖా తంలో కొనసాగుతున్న అల్పపీడనం కొద్ది గంటల్లో వాయు గుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నా యని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్ల డించింది.






## తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి తితిదే ఛైర్మన్ భూమిపూజ

జిల్లాలోని తలకోనలో శ్రీసిద్ధేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు భూమిపూజ చేశారు. అంతకుముందు ఆయన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం ఆలయం, నూతన పుష్కరిణి నిర్మాణానికి ఛైర్మన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతవరణంలో కొలువైన సిద్ధేశ్వరాలయ జీర్ణోద్ధరణ చేపట్టమన్నారు. ఆలయం శిథిలావస్థలో ఉన్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే నాని తితిదే దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. సీఎం చంద్రబాబు అనుమతితో.. ఆలయ పునర్నిర్మాణానికి రూ.19.13 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణంతో తలకోన ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందన్నారు.



## సబితా ఇంద్రారెడ్డికి హైకోర్టు నోటీసులు

- మాజీ ఐఏఎస్ కృపానందానికి సైతం..
- ఓబుళాపురం మైనింగ్ కేసులో కీలక పరిణామం



ఓబుళాపురం మైనింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఇందులో A8, A9 నిందితులుగా ఉన్న అప్పటి గనులశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంలను నిర్దోషులుగా ప్రకటిస్తూ మే 6న హైదరాబాద్ సీబీఐ కోర్టు తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే. అయితే ఆ తీర్పును రద్దు చేయాలని కోరుతూ సీబీఐ ఇటీవలే తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో అనూహ్యంగా విచారణ నుంచి జస్టిస్ బి.విజయ్ సేన్రెడ్డి తప్పుకున్నారు. నిందితుల్లో ఒకరి తరపున గతంలో తాను వాదనలు వినిపించానని, అందువల్ల సీబీఐ అప్పీలుపై విచారణ చేపట్టలేని తెలిపారు. దీంతో తాజాగా మరో న్యాయమూర్తి సీబీఐ అప్పీల్పై ఇవాళ విచారణ చేపట్టారు. సీబీఐ తరపున శ్రీనివాస్ కపాటియా వాదనలు విని పించగా.. కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని హైకోర్టు సబి తాఇంద్రారెడ్డితో పాటు మాజీ ఐఏఎస్ కృపానందానికి నోటీసులు జారీ చేసింది.

# సంపాదకీయం

## రచన ప్రశ్నతో మొదలవ్వాలి



తమిళ రచయిత జయమోహన్ గారిని బుక్ బ్రహ్మ లిటరరీ ఫెస్టివల్‌లో చూసినప్పుడు ఒక సీనియర్ రచయిత లాంటి వేషభాషలు ఏం కనిపించలేదు. ఒక నార్మల్ సీనియర్ పర్సన్ లాగే అనిపించారు. తమిళ రచయిత జయమోహన్ గారిని బుక్ బ్రహ్మ లిటరరీ ఫెస్టివల్‌లో చూసినప్పుడు ఒక సీనియర్ రచయిత లాంటి వేషభాషలు ఏం కనిపించలేదు. ఒక నార్మల్ సీనియర్ పర్సన్ లాగే అనిపించారు. నార్మల్ సీనియర్ పర్సన్స్‌కి కొన్ని కచ్చితమైన అభిప్రాయాలు ఉంటాయి, కొన్ని భేషజాలు ఉంటాయి, ముఖ్యంగా కొత్త తరం పట్ల ఒక చిన్నచూపు ఉంటుంది. కానీ, జయమోహన్ నా ఊహలు అన్నింటినీ తారుమారు చేశారు. సింపుల్, ఫ్రెండ్లీ, సులభంగా మాట కలపగలిగే వ్యక్తి. మూడో రోజు ఉత్సవం ముగిశాక అందరూ వీడ్కోళ్లు చెప్పుకొని వెళ్ళిపోతుంటే, నాకు ఈ ఉత్సవం నుంచి ఒక పరిపూర్తి కావాలనిపించింది. ఆయనతో, ఇలా గుంపులో నిల్చొని కాకుండా, ఒక ముఖాముఖి చర్చ చెయ్యాలనిపించింది. ఆయన్ని అడగ్గానే చాలా మామూలుగా 'ఒకే ష్యూర్' అన్నారు. రాత్రి సెంట్రల్ యూనివర్సిటీ తమ్ముళ్ళు లిఖిత్, హర్ష, ఝూన్సీ పబ్లికేషన్స్ శ్రీదివ్యలను వెంటేసుకుని, లైట్లు ఆర్పేసిన కారిడార్‌లో ఫోన్ టార్చ్ ఆన్ చేసుకొని ఆయన గదికి చేరుకున్నాను. తలుపు తీయగానే ఎదురుగా టేబుల్ ముందు కూర్చుని జయమోహన్ నవ్వుతూ కనిపించారు. దండం పెట్టి ఎదురుగా ఉన్న మంచం మీద కూర్చున్నాను. మేమంతా సెటిల్ అయ్యాక జయమోహన్ మాట్లాడం మొదలైంది. తెలుగులో నాకు బాగా నచ్చిన నవల అల్పజీవి. విశ్వనాథ శాస్త్రి (రావి శాస్త్రి) గారి ఆ నవల ఎంతో గొప్ప రచన. నేను వివిధ భారతీయ భాషలలో వచ్చిన నవలల్ని పరిచయం చేస్తూ తెలుగు నుంచి 'అల్పజీవి' నవలని పరిచయం చేశాను. అలాగే నాకు చలం రచనలు కూడా ఇష్టం. దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి కవిత్వం నాకు ఎంతో ఇష్టం.అసలు మీరు ఎందుకు రాస్తారు? డబ్బు, పేరు, కీర్తి ఇలాంటి వాటి కోసమా లేక ఒక కథ చెప్పాలనే, లేదా మీ లోపల ఉన్నదాన్ని వ్యక్తపరచాలనే ఓ బలమైన కోరిక వల్లనా? ఇండియాలో రచయితగా మీరు బతకలేరు. రచన ఒక ఉద్యోగంగా అయ్యే పరిస్థితి లేదు. నేను ఇరవై ఏళ్ళు ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం చేసి, నాకు సినిమాల్లో అవకాశాలు రావడం మొదలయ్యాక నేను ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను.

(ఆయన పేరు మీద మూడు వందల పైనే పుస్తకాలు ఉన్నాయి!) ఎవరైనా రచయిత ఎక్కువ కాలం రచయితగా కొనసాగాలంటే ఆరోగ్యకరమైన శరీరం ఉండడం ముఖ్యం. నేను నా శరీరాన్ని చాలా బాగా మెయింటైన్ చేస్తాను. ఆహారపు అలవాట్లు, నిద్రా, కాలకృత్యాలు అన్నీ పెర్ఫెక్ట్‌గా ఉంటాయి. నాకు ఇప్పుడు 63ఏళు ్ళ. ఏ ఆరోగ్య సమస్యలూ లేవు. నేను అలోపతి మందులు కూడా అంత త్వరగా తీసుకోను, మత్తు కలిగించే ఎలాంటి మాదక ద్రవ్యాలూ ఎప్పుడూ తీసుకోలేదు. రచయితకి తన శరీరం పట్ల శ్రద్ధ ఉండాలి.రచన ఎప్పుడూ %అఆముు (అనవశీశ్రీశీస్త్రవ% అనే మాటని ఆయన అన్నారు)తో మొదలు అవకూడదు. నీకు ఆల్రెడీ తెలిసిందాన్ని నిరూపించడం కోసం అన్నట్టుగా రచన చెయ్యకూడదు. రచన ప్రశ్నతో మొదలు అవ్వాలి. ఇప్పుడు తెలుగులో వచ్చిన 'తెల్ల ఏనుగు' నవలే తీసుకుంటే, అది ఒక ప్రశ్నతో మొదలైంది? ఈ దేశంలో దళితులు తెల్లవాళ్ళ పాలనను సపోర్ట్ చేశారు. ఎందుకంటే, దేశీయ రాజసంస్థానాలతో పోల్చుకుంటే, బ్రిటిష్ పాలనలో వాళ్ళకి గౌరవప్రదమైన జీవితం దొరికింది. కానీ అదే తెల్లవాడు కొన్ని కోట్లమంది చనిపోయే కరువుకు కారణం అయ్యాడు. ఆ కరువులో కళ్ల ముందు అన్ని వేలమంది చనిపోతూ ఉంటే ఏ చదువుకున్న బ్రాహ్మడూ దాని గురించి రాయలేదు. వీటన్నింటికి కారణం ఏంటి అనే ప్రశ్నతో ఈ నవల మొదలైంది. నవల చివరిలో నాకు దొరికిన సమాధానం ఎలాంటిదైనా కావొచ్చు. కానీ, ఆ సమాధానాన్ని అన్వేషిస్తూనే నా రచన నడుస్తుంది.ప్రస్తుతం తెలుగులో అస్తిత్వ వాద ఉద్యమాలు బలంగా ఉన్నాయి. ఎంతోమంది వివిధ నేపథ్యాల నుంచి వచ్చి రచనలు చేస్తున్నారు. ఒక వాదన ఏంటంటే ఎవరి గురించి వాళ్లే రాసుకోవాలని, వేరే వాళ్ళు రాయడం అన్నది సరైనది కాదని. దాని గురించి మీరేం అంటారు? ఎవరి గురించి వాళ్ళు రాసుకోవడం మంచిదే. కాకపోతే మనం మనుషులు గానే ఎంతో వైవిధ్యం ఉన్న వాళ్ళం. మన పక్కనున్న వ్యక్తి గురించే మనకు తెలీదు. అలాంటప్పుడు వేరే వాళ్ళ గురించి నేను ఎలా రాయగలను? నేను రాసింది అంతా నా ఊహే అవుతుంది, లేదా నా అవగాహన అవుతుంది. ఇప్పటిదాకా వచ్చిన రచనలు అన్నీ అలా వచ్చినవే. ఇక్కడ మనం గుర్తుపెట్టుకోవాల్సింది మనకు తెలీని దాని గురించి రాస్తున్నప్పుడు మనకు ఉండాల్సింది అవగాహన మాత్రమే కాదు కూడా. వేరే జీవితో మనకు, 'తానే నేను' అన్నంతగా సహానుభూతి కలిగినప్పుడే మనం రాయగలం. ఇది ఒక నేపథ్యం కలిగిన వ్యక్తి మరొక నేపథ్యం గురించి రాసేటప్పుడూ ఉండాలి, ఒక వ్యక్తి మరొక వ్యక్తి గురించి రాసేటప్పుడూ ఉండాలి. తమిళంలో వెల్లలార్ అనే కవి అంటాడు "నీళ్ళు లేక ఎండిపోయిన మొక్కను చూస్తే, నా మనసుకి ఎంతో కష్టంగా ఉంటుంది" అని. ఒక మొక్కతో కూడా మనల్ని మనం ఎంపతైజ్ చేసుకోగలిగినప్పుడు, వేరే నేపథ్యం కలిగిన వ్యక్తులతో ఎందుకు చేసుకోలేం?

బహుశా ప్రపంచంలో అతిపెద్ద నవల నేనే రాసానేమో. 'వెన్మురసు' (మహాభారతం కథ) ఇరవై నాలుగు వేల పేజీల నవల. వెయ్యి పేజీల నవలలు, ఐదు వందల పేజీల నవలలు కూడా ఓ పది దాకా రాసాను. నా దృష్టిలో కాల్పనిక రచయితకి సాహిత్య పఠనం చాలా ముఖ్యం. క్లాసిక్స్ అనే రచనల్ని 15 నుంచి 20 మధ్య వయసులోనే చదవాలని అంటాను. అప్పుడు అర్థం కాకపోవచ్చు. కానీ మనసులో ముద్రించుకుపోతాయి. నా కూతురు తన పదిహేనవ ఏట టాల్‌స్టాయ్ 'వార్ అండ్ పీస్' చదివింది. పూర్తి అయిన తర్వాత అందులో ఓ ప్రధాన పాత్ర చనిపోయినందుకు ఏడ్చింది కూడా, తన ఏడుపు ఆపడం కోసం ఒక డ్రెస్ కొనివ్వాల్సి వచ్చింది. ఇప్పుడు తను చాలా మంచి రచయిత్రి అయింది. నా కొడుకు కూడా అంతే. విస్తృతమైన పఠనం మన ఊహాశక్తిని పెంచుతుంది. అలాగే మనం రాస్తున్న సబ్జెక్ట్ కోసం చేసే స్టడీ కూడా చాలా ముఖ్యం (ఇక్కడ ఆయన సోషియాలజీ, పొలిటికల్ ఎకానమీకి సంబంధించిన కొంతమంది రచయితల పేర్లు చెప్పారు). అలాగే నేను నా మనసులో ఎప్పుడూ కథల కోసం ధ్యానం చేస్తూ ఉంటాను. చటుక్కున ఒక మెరుపు మెరుస్తుంది. వెంటనే రాసేస్తాను.

రచనలో డెప్త్ అంటే ఏంటి? ఒక థ్రిల్లింగ్ రీడింగ్ అనుభవాన్ని ఇచ్చే పాపులర్ నవలకి, క్లాసిక్ నవలకి ఈ 'డెప్త్' విషయంలోనే తేడా చెప్తుంటారు.

# తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్

వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇవాళ ఉదయం తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతించింది. దీంతో డీఎస్పీ వెంక టేశ్వర్లు బృందం ఆధ్వర్యంలో దాదాపు 750 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అదే సమయంలో ఎర్రగుంటపల్లి ఫ్లైఓవర్ వద్ద మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి శివుడి విగ్రహ ఆవిష్కరణకు వచ్చారు. అప్పుడే పెద్దారెడ్డి బయలుదేరడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో తాడిప త్రికి వెళ్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డిని నారాయణరెడ్డి పల్లి వద్ద పోలీసులు ఆపేశారు. దీంతో పోలీసు లతో పెద్దారెడ్డి వాగ్వాదానికి దిగారు. హైకోర్టు ఆర్డర్స్ ఉన్నా ఎందుకు అడ్డుకుంటున్నారని డీఎస్పీని ప్రశ్నించారు. అంతా జేసీ ప్రభాకర్ రెడ్డి చెప్పినట్లే జరుగుతోందని మండిపడ్డారు. ఏపీలో పోలీస్ వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని విమర్శించారు. ఈ మేరకు పెద్దారెడ్డిని అక్కడి నుంచి పోలీసులు వెనక్కి పంపించారు.

### హైకోర్టుకు తెలియజేస్తాం : డీఎస్పీ

'తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి కార్యక్రమం ఉంది. అందుకే పెద్దారెడ్డిని ఆపాల్సి వచ్చింది. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే శాంతిభద్రతల సమస్య వస్తుంది. అన్ని విషయాలు హైకోర్టుకు తెలియజేస్తాం' అని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పెద్దారెడ్డిని తాడిపత్రి లోకి అనుమతించవద్దంటూ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కాసేపట్లో ధర్మాసనం ఆ పిటిషన్పై విచారణ చేపట్టనుంది.

### హైకోర్టు కాదు.. ఎవరు చెప్పినా రానివ్వం : జేసీ

ఈ నేపథ్యంలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దమ్ముంటే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి రావాలని సవాల్ విసిరారు. తనకు ఆయనపై ఎలాంటి కక్ష లేదని కామెంట్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలను వేధించిన కారణంగానే ఆయన అడ్డుకుంటున్నారనిపేర్కొన్నారు. ఆ దౌర్జన్యాలపై పెద్దిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ టీడీపీ నాయకులెవరినీ తాడిపత్రిలోకి రానివ్వలేదని గుర్తు చేశారు. హైకోర్టు కాదు.. ఎవరు చెప్పినా తాడిపత్రిలోకి రానివ్వబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో పోలీసులపై కేతిరెడ్డి ఆరోప ణలు మానుకోవాలని జేసీ హితవు పలికారు.

### హైకోర్టు ఉత్తర్వులు ఇవీ..

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈ నెల 18న తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చేందుకు భద్రత కల్పించాలని పోలీసులను హైకోర్టు ఆదే శించింది. ఇవాళ ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో ఇంటికెళ్లాలని పెద్దారెడ్డికి స్పష్టం చేసింది. అనుచరులను రెచ్చగొట్టొద్దని, కాన్వాయ్లో ఐదు వాహనాలే ఉండాలని సూచించింది. ఆయన ఇంటి వద్ద ఏ సమయం లోనైనా 50 నుంచి 60 మందికి మించి ఉండ కూడదని తేల్చి చెప్పింది. పెద్దారెడ్డితో పాటు ఆయన రాజకీయ ప్రత్యర్థితో సమస్య ఏర్పడితే ఎదుర్కొనేందుకు అదనపు పోలీసు బలగాలను మోహరించాలని ఆదేశించింది.

# ఏపీకి వాయు'గండం'

అల్పపీడనం బలపడే అవకాశం కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ రేపు తీరం దాటే అవకాశం రాష్ట్రానికి వాయుగండం పొంచి ఉంది. బంగాళాఖా తంలో కొనసాగుతున్న అల్పపీడనం కొద్ది గంటల్లో వాయు గుండంగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నా యని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్ల డించింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్న అల్పపీడనం, రేపు మధ్యాహ్నానికి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అందువల్ల మత్స్య కారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. నదులు, వాగుల సమీపం లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ నేపథ్యంలోనే విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించింది. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరంజ్ ఎలెర్ట్ జారీ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగుతున్నాయి. గడచిన 24 గంటల్లో విశాఖలోని కాపు లుప్పాడలో 15.3 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న వరద ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రకాశం బ్యారేజీపై అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మొత్తం 70 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 2.84 లక్షల క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉండగా, రేపటికి 3.97 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉంది. ఎల్లుండికి 7 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బ్యారేజీకి దిగువ ప్రాంతాల ప్రజలు, మత్స్యకారులను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# స్త్రీ శక్తిని రాష్ట్రమంతా అమలు చేస్తున్నందుకు జగన్‌కు కడుపు మంట: మంత్రి సంధ్యారాణి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై వైకాపా విమర్శలు చేయడం అర్థరహితమని మంత్రి సంధ్యారాణి అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసహనంతోనే వైకాపా నేతలు మాట్లాడుతున్నట్లు ప్రజలంతా గమనించారన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిపై కోర్టుకు వెళ్లిన జగన్ తీరును రాష్ట్ర ప్రజలంతా చూశారని విమర్శించారు."తల్లి, చెల్లిపై కోర్టుకెళ్లిన వ్యక్తి కూడా మనపై మాట్లాడతారా? సీఎంగా పని చేసిన వ్యక్తి.. జాతీయ జెండా కూడా ఎగురవేయలేని స్థితిలో ఉన్నారా? భరతమాత అంటే జగన్‌కు గౌరవం లేదు.




జిల్లాకే పరిమితం చేద్దామనుకున్న 'స్త్రీ శక్తి'ని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నందుకు జగన్‌కు కడుపు మంటగా ఉంది. స్త్రీశక్తి, తల్లికి వందనం పథకాల ద్వారా మహిళలంతా పండుగ చేసుకుంటుంటే జగన్ మాత్రం కడుపు మంటతో రగిలిపోతున్నారు. బాలికల నుంచి వృద్ధుల వరకూ ఏ మహిళకు 'స్త్రీ శక్తి' అందడంలేదో జగన్ సమాధానం చెప్పాలి. ప్రజల మీద అక్కసు ఇలానే కొనసాగితే ఉన్న 11కూడా ఈసారి మిగలవు. మాజీ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది. మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న చంద్రబాబును విమర్శించే హక్కు ఎవరికీ లేదు" అని సంధ్యారాణి అన్నారు.

# దోచుకుంటున్నా..కేసుల్లేవ్..!

తిరునగరిలో మెప్మా గాడినపడటం లేదు. 26వ డివిజన్ పరిధిలో రెండేళ్ల కిందట ఓ ఆర్పీని, కార్పొరేటర్ భర్త సహకారంతో నియమించుకున్నారు. సదరు ఆర్పీ రూ.29 లక్షలు స్వాహా చేసింది. మెప్మా అధికారులు, వైకాపా నాయకులు రాయభారం చేయగా రూ.12 లక్షలు మాత్రమే చెల్లించి చేతులెత్తేసింది. మెప్మా అధికారులు ఆర్పీకి ఫోన్‌చేస్తేకార్పొరేటర్ భర్త అడ్డుపడుతూ వచ్చారు. సీవో, సీఎంఎం మెప్మా నియమించిన ఆడిట్ బృందంతో కాకుండా ప్రైవేటు ఆడిట్ చేయించడంపై అప్పట్లో విమర్శలు ఉన్నాయి. ఇటీవలే లక్ష్మీపురం, పార్వతీపురం ఝాన్సీ లక్ష్మీభాయి సమాఖ్య ఆర్పీ లత రూ.కోటి వరకు కాజేశారు. ఈ సొమ్ము వస్తుందో రాదో తెలియని పరిస్థితి. 26 సంఘాలకు చెందిన మూడువేల మంది మహిళలు బాధితులుగా మిగిలారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. సంఘాల్లో జరిగే మోసాలు వాటంతటవే బయటపడితే తప్ప అధికారులు పట్టించుకోరు. రూ.కోట్లలో అక్రమాలు జరిగినా మెప్మా సిబ్బంది, అధికారుల పంచాయితీతో సమసిపోతుందే తప్ప కనీసం ఒక్క పోలీస్ కేసు నమోదుకావడం లేదు. పోలీస్ కేసులు నమోదు కాకపోవడం, ప్రైవేటు ఆడిట్ బృందాలచే ఆడిట్ చేయించడం, ఆర్పీలను లాగిన్ లేకుండా కొనసాగించడం వెనుక ఉన్నతస్థాయి సిబ్బంది హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా ఏకంగా 13 మంది ఆర్పీలు లాగిన్‌లు తొలగించినప్పటికీ అనధికారింగా కొనసాగుతున్నారు. సంఘాలపై పెత్తనం కొనసాగిస్తున్నారు.

### వీడని వైకాపా వాసనలు

సభలు, సమావేశాలు, వైకాపా నేతల వ్యక్తిగత ప్రచారం, జనసమీకరణ వంటి అంశాలకు గత



పాలనలో మెప్మా వేదికైంది. అప్పట్లో కీలకంగా పనిచేసిన సిబ్బందే ఇప్పటికీ మెప్మాను శాసిస్తున్నారు. బదిలీ చేసినా పలుకుబడి ఉపయోగించి ఇక్కడే కొనసాగుతున్నారు.

# భూమికి హక్కేదీ.. భుక్తికి దిక్కేదీ..?

### కాకినాడ సెజ్‌లో రైతుల భూములు

రైతులకు భూములున్నా, వాటిలో సాగు చేసుకుంటున్నా.. హక్కు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలేవీ వారికి అందని విచిత్ర పరిస్థితి ఇది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నవారంతా తమ భూములపై హక్కు కాకినాడ సెజ్ పేరునే ఉందని వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వం కాకినాడ సెజ్‌లో అవార్డు భూములు వెనక్కి ఇచ్చేయాలని జీవో జారీ చేసినా.. అమలుకు నోచలేదు. కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని కర్షకులు కోరుతున్నారు. నీ కాకినాడ సెజ్ పేరుతో యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో 10,300 ఎకరాల భూములు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 8,120 ఎకరాలను రైతులు ఇష్టపూర్వకంగా పరిహారం తీసుకుని సెజ్‌కు రిజిస్ట్రేషన్ చేయించారు. మిగతా రైతులు 2,180 ఎకరాలు ఇవ్వకున్నా.. సెజ్ బలవంతంగా పరిహారం ఇచ్చి సేకరించింది. రైతులు తమ భూములకోసం ఎన్నో పోరాటాలు చేశారు. కేసుల్లో ఇరుక్కుని కోర్టులు, జైలుకు కూడా వెళ్లారు. 15 ఏళ్ల తరువాత వైకాపా ప్రభుత్వం 2021లో అవార్డు భూములను రైతులకు తిరిగిచ్చేయాలని జీవో జారీ చేసింది. ఎలాంటి ఆర్థిక భారం వేయకుండా ఉచితంగా రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించింది. ఇది అమలుకు నోచలేదు. ఆ సమయంలో వైకాపా నాయకులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించేసుకున్నారు. సామాన్య రైతులు 1,551 మందికి నిరాశే మిగిలింది.

### ప్రభుత్వ పథకాలు అందడం లేదు..

ఈ భూములు రైతుల స్వాధీనంలో ఉన్నా.. ఆన్‌లైన్‌లో కాకినాడ సెజ్ పేరిట చూపిస్తున్నాయి. దాంతో సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు అందడం లేదు. వారి పిల్లలకు పెళ్లిళ్లు చేసి కట్నకానుకలుగా భూములిద్దామనుకున్నా కుదరడం లేదని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం హక్కు కల్పించాలని కోరుతున్నారు.



# "బీజేపీదే భవిష్యత్తు" గీసుకొండలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

**- మాజీ ఎంపీపీ కామని భాస్కర్, ఆర్టిసిడిఓ పడిదల కిషన్‌రావు బీజేపీలో చేరిక**



గాయత్రి వార్తలు

గీసుకొండ మండలంలో బీఆర్ఎస్ కూలిపోతోందన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి. ఎలుకుర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కామని భాస్కర్, ఊకల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పడిదల కిషన్‌రావు బీజేపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో కలకలం రేపింది. మండల అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. పెసురు విజయ్‌చెందర్ రెడ్డి సమక్షంలో వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు.డా. కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ "బీఆర్ఎస్ వైఫల్యాలు, అవినీతి పాలనతో ప్రజలు విసిగిపోయారు. మోదీ నాయకత్వంలో గ్రామీణాభివృద్ధి వేగంగా జరుగుతోంది. రాబోయే రోజులు బీజేపీదే" అని ధైర్యంగా అన్నారు.మాజీ వైస్ ఎంపీపీ కామని భాస్కర్ మాట్లాడుతూ "గ్రామాభివృద్ధి, ప్రజా సేవే నా లక్ష్యం. అందుకే బీజేపీలో చేరాను. పార్టీ బలోపేతం కోసం పల్లె స్థాయిలో కృషి చేస్తాను" అని నిశ్చయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ములక ప్రసాద్, నిమ్మగడ్డ జాన్ విక్రమ్, పగడాల రాజ్ కుమార్, కూతురు రాజు, ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న విజయ్ కుమార్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయండి

**- భూ కబ్జాలు, అవినీతి, బెదిరింపులు, అక్రమాల ఆధారాలతో పిసిసి చీఫ్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు**

గాయత్రి వార్తలు

భూ కబ్జాలు, అక్రమాలు, అవినీతి, కులం పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న విజయ్ కుమార్ అలియాస్ కొమ్ము యాదగిరిని పార్టీ సభ్యత్వం నుండి తొలగించాలని కోరుతూ సోమవారం గజ్వేల్ కాంగ్రెస్ నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రతిరోజు బిఆర్ఎస్, బిజెపి నేతలతో అంటకాగుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కొమ్ము ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, ఎంపీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ప్రచారం చేసి నట్లు స్పష్టం చేశారు. అయితే తన ఎస్సీ సెల్ అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని గ్రామాల్లో భయభ్రాంతులకు గురిచేస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నట్లు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తెచ్చారు. డిసిసిబి ఎన్నికల్లో సైతం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి ఇద
అభ్యర్థులను విత్ డ్రా చేయించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా కొండపాక శివారులోని భూమిని ఓ మహిళను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోగా, జప్తి నాచారం శివారులో ప్రభుత్వ భూమి కబ్జా చేసి అనుచరులచే నిర్మాణాలు చేపట్టడం, తిమ్మారెడ్డిపల్లి లోని ప్రభుత్వ భూమి అక్రమనకు యత్నం తదితర చేపట్టినట్లు చెప్పారు. మండలంలో అమాయకులు, కాంగ్రెస్ నేతలను తన కులాన్ని అడ్డం పెట్టుకొని బెదిరింపులకు పాల్పడడం, తదితర చర్యలతో పార్టీ ప్రతిష్టకు మచ్చ తేస్తున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా పాల్గొనలేదని చెప్పారు. అంతేకాకుండా డిసిసి ఆధ్వర్యంలో సిద్దిపేట నుండి గవర్నర్ కార్యాలయం వద్దకు చేపట్టిన పాదయాత్రలో ఏ రోజు కూడా పాల్గొనలేదని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీన డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సిద్దిపేటలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సందర్భంలో కొంతమందిని రెచ్చగొట్టి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం, ఆయన వాహన కాన్వాయిపై దాడి చేయించడం, దిష్టిబొమ్మలు తగలబెట్టించడం సంఘటనలకు పాల్పడినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూండ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,




విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, పరశురాం, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కృష్ణ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, లింగారావు, సుఖేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య గౌడ్ తో పాటు తాజా మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డియాదగిరి నేతలు అజ్గర్ గుంటుకు శ్రీను కర్నకర్ రెడ్డి గాడిపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ బబ్బూరి నరేష్ గౌడ్, డప్పు గణేష్ జూపల్లి లక్ష్మణ్ రాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ దేవాలయ 28వ వార్షికోత్సవం

గాయత్రి వార్తలు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో పద్మ శాలి సంఘము, శ్రీ శివ మార్కండేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ 28వ దేవాలయం వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ స్వస్తి వాచనము, స్వామివారికి రుద్రాభిషేకం, పాలాభిషేకం, బిల్వపత్రి పూజ, అమ్మవారికి ఒడి బియ్యం, మహా నివేదత తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డమిది ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు దొంతుల ప్రభాకర్ మాట్లాడుతూ మనము ఎన్ని దేవతల పూజలు చేసిన, కుల దేవత పూజలు చేయనిది ఏ వ్రతం సఫలం కాదు, కుల దేవతలే దు:ఖము బాపు, కులదేవతలే ఆరోగ్యమునిచ్చు, అని పూరాణాలో వ్యాసుని మాట కావున పద్మశాలీల కుల దేవత, మన మార్కండేయ స్వామి ఈ స్వామిని కొలిస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం, కలుగునని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ ఆలయ క్యాషియర్ ఆడెపు బాలచంద్రం,సెక్రటరీ గాడి పల్లి విజయకుమార్, దేవులపల్లి రాజారాం కమిటీ సభ్యులు. స్వర్గం చంద్రం, చెర్ల నర్సింలు, రాచకొండ శ్రీనివాస్ తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం. తలకొక్కుల ప్రేమ్ కుమార్, సలహాదారులు గాడిపల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గాప్రసాద్, నల్ల శివకుమార్, బండి వెంకట నరసయ్య, చెప్యాల మల్లేశం, పోశెట్టి పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

గాయత్రి వార్తలు

నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి.డీఎం %ఢ% హెచ్ఓ డా. ప్రకాష్ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ "సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు తప్పనిసరిగా జరగేటట్లు చర్యలు తీసుకోవాలి" అని వైద్య సిబ్బందిని ఆదేశించారు.తర్వాత వజీనేపల్లి మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. "1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న విద్యార్థులు తప్పనిసరిగా సంవత్సరానికి రెండు







సార్లు ఆల్బెండజోల్ మాత్రలు మింగాలి. లేకపోతే కడుపునొప్పి, వాంతులు, రక్తహీనత, బలహీనత, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. ఇవి చదువులో ఆటంకం కలిగిస్తాయి" అని డా. ప్రకాష్ వివరించారు.అదే విధంగా విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ శుభ్రమైన నీరు త్రాగాలి తినే ముందు చేతులు కడుక్కోవాలి బాత్రూం తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.కిషోర రక్ష ప్రోగ్రాం సమీక్ష గత నాలుగు రోజులుగా స్కూల్లో జరుగుతున్న కిషోర రక్ష ప్రోగ్రాంను కూడా ఆయన సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణ, మెరుగైన ఉత్తీర్ణత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించారని తెలిపారు. మూడు నెలల తర్వాత మళ్లీ వైద్యపరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, ఆర్ బి ఎస్ కే ఫార్మసీ ఆఫీసర్ అన్నపూర్ణ, దివ్య, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్, హెల్త్ అసిస్టెంట్లు గొడిశాల భాస్కర్, జ్యోతి, ఆశా జ్యోతి, స్కూల్ ప్రిన్సిపల్ జయశ్రీ, స్కూల్ ఫార్మసీ ఆఫీసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వయ్ పాపన్న 375 వ జయంతి వేడుకలు



గాయత్రి వార్తలు

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు అర్పించిన గజ్వేల్ గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయు పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత అన్నారు. గజ్వేల్ చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మీడియాతో మాట్లాడుతూ. సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఈయన చేసిన కృషి చరిత్రలో నిలిచింది. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ఒక ప్రతీక. నాటి కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను కావాలని ప్రజాస్వామ్యక స్ఫూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయం. విశ్వ కీర్తి పొందిన ఆయన గొప్పదనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జేజేల వెంకటేశం, గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్, పంజలా గణేష్ గౌడ్, రాజా మల్లా గౌడ్, జె.బలరాం గౌడ్, జె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్,జె.శ్రీనివాస్ గౌడ్, నక్క.రేగొండ గౌడ్, రాములు గౌడ్, నర్సింలు గౌడ్, తిరుపతి గౌడ్ , ఏ. సుధాకర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లేశం గౌడ్,కే.అర్జున్ గౌడ్, తాళ్ల నాగరాజు గౌడ్, రాములు గౌడ్,గుర్రం దేవేందర్ గౌడ్,ఎం శ్రీనివాస్ గౌడ్,బి.స్వామి గౌడ్, అప్కారి శ్రీధర్ గౌడ్, నర్సా గౌడ్, రాజుగౌడ్, బాలరాజు గౌడ్, భాను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

గాయత్రి వార్తలు



నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని పాకాల సెంటర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి, గౌడ సంఘం జిల్లా నాయకుడు మచ్చిక రాజు గౌడ్ పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మచ్చిక రాజు గౌడ్ మాట్లాడుతూ "సాధారణ బీసీ కుటుంబంలో పుట్టిన పాపన్న గారు తన ధైర్యం, జ్ఞానం, నాయకత్వంతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. 17వ శతాబ్దంలోనే ఆయన మానవహక్కుల కోసం పోరాడిన తొలి యోధుడు. ఆయన పాలనలో సామాజిక న్యాయం, ధర్మ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు. నేడు మన బీసీ వర్గం అభివృద్ధి చెందాలంటే పాపన్న గారి పోరాటం స్ఫూర్తిగా తీసుకొని విద్య, ఉపాధి, మహిళలకు సమాన అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలి" అన్నారు.జయంతి సందర్భంగా పాపన్న స్ఫూర్తిని అనుసరిస్తూ సమాజ అభ్యున్నతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తాం...

**ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్
గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్
ఉమ్మడి వరంగల్ జిల్లా....**

గాయత్రి వార్తలు

బహుజన చక్రవర్తి గౌడ ముద్దుబిడ్డ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిర్ర హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాపన్న విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ సర్దార్



సర్వాయి పాపన్న రాజ్యాధికారం కోసం చేసిన పోరాటాలు ఆయన రచించిన పన్నాగాలు ధైర్య సాహసాలు మనందరిలో ఉండాలని అయన చెప్పిన విధంగా అతను ఆశయాలను కొనసాగిస్తూ ఐక్యంగా ముందుకు వెళ్లి మన యొక్క గౌడ కులంని బహుజన వర్గాలను ముందుకు తీసుకెళ్లడమే మనం పాపన్న కిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ గౌడ, సంఘ నాయకులు బుర్ర రాజమౌళి, చిర్ర సతీష్, రామ్మూర్తి,చిర్ర సాంబయ్య గౌడ్, సంఘం అధ్యక్షుడు తడక రాజయ్య గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు చిర్ర భద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ చిర్ర రాజయ్య గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు దొమ్మటి రమేష్ గౌడ్, తండ సాంబయ్య గౌడ్, పిల్లల పెద్ద ఎల్లయ్యగౌడ్, చిర్రా రమేష్ గౌడ్, తడుక కుమార్ స్వామి గౌడ్, దొమ్మటి రాజయ్య గౌడ్, రాపర్తి శ్రీధర్ గౌడ్, బండి రమేష్ గౌడ్, గునిగంటి రమేష్ గౌడ్, గాజర్ల అశోక్ గౌడ్, పోశాల భద్రయ్య గౌడ్, రాపర్తి సంతోష్ గౌడ్, రాపర్తి భద్రయ్య గౌడ్, కాసగాని సాయికుమార్ గౌడ్, తడక సురేష్ గౌడ్, తడక హరీష్ గౌడ్, కడారి సారంగం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కష్టాలు తీరేది ఎప్పుడో

గాయత్రి వార్తలు



వరంగల్ జిల్లా చే న్నారావు పేట మండలం అమీ నా బాదులో యూరియా కోసం మహిళల కూడా మరియు అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు రైతులను నియంత్రించడంలో పోలీసులు నానాత టా లు పడ్డారు అయినా కొంతమంది రైతులకు యూరియా లభించకపోవడంతో ఆవేశంతో కాంగ్రెస్ పార్టీ శా పనా ర్థాలు పెట్టారు ఇప్పటికైనావె ట నే అధికారులు స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు

# ఘనంగా దొంతి జన్మదిన వేడుకలు..

**- ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్..**




గాయత్రి వార్తలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ రోజు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు..అనంతరం మండల కేంద్రంలో అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు....ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపిపి మండల కమిటీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళ విభాగం ఎస్సి సెల్ ఎస్టీ సెల్ బీసీ సెల్ మైనారిటీ సెల్ విభాగం నాయకులు మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కొదమసింహాలో ఆ ఏమోషన్ లేదు
# ఆనాటి చిరు చిరు సినిమాపై రాజమౌళి అభిప్రాయం

ప్రస్తుతం రాజమౌళి మహేశ్‌బాబుతో మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవంబరులో ఇందుకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సన్నివేశాలను భావోద్వేగంగా మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో సిద్ధహస్తులు దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరించడమే కాదు, బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపిస్తాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా




రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం'చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. అప్పట్లో థియేటర్‌లో 'కొదమసింహం' సినిమా చూస్తున్నా. అందులో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోతారు. అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. ఆ సీన్ చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యా. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదనిపించింది. సాయం చేసిన ఒక వ్యక్తికి థ్యాంక్స్ చెప్పకపోతే ఆ భావోద్వేగం ఎలా సంపూర్ణమవు తుందనిపించింది. అది నా మైండ్‌లో అలాగే ఉండిపోయింది. ఒక ప్రేక్షకుడిగా అప్పుడు నా ఎమోషన్ తృప్తి చెందలేదు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయని రాజమౌళి చెప్పుకొచ్చారు.

# రాజమౌళి చేతుల మీదుగా రావు బహద్దూర్ టీజర్



టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించారు.. బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. 'రావు బహదూర్' అనే -టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు.'అనుమానం పెనుభూతం' అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు- టీ-జర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్‌టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# హీరో సూర్యతో వెంకీ అట్లూరి మూవీ



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం తన 46వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చుట్టూ ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ అయింది. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ నటించనున్నారన్న వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. ఈ రూమర్స్‌పై తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి స్పందిస్తూ.. అనిల్‌కపూర్‌ను మేము ఎప్పుడూ కలవలేదు. ఆయనతో ఫోన్‌లో కూడా మాట్లాడలేదు. కానీ, ఎక్కడి నుంచి ఈ వార్తలు పుట్టుకొచ్చాయో మాకు తెలియదు. ఇలాంటి రూమర్స్‌ను నమ్మకండి. అధికారికంగా మేము చెప్పిన సమాచారాన్నే నమ్మండని స్పష్టం చేశారు. 'సార్' , 'లక్కీ భాస్కర్' సినిమాల తర్వాత వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. ఇందులో మమితాబైజు హీరోయిన్‌గా, అలాగే రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఈ 'సూర్య 46' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. మేకర్స్ ఈ సినిమాను వచ్చే 2026 వేసవిలో విడుదల చేయాలని భావిస్తున్నారు. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీ-వల రిలీజ్ చేసిన సూర్య బర్త్ డే పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ప్యూర్ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ గా గా వస్తున్న ఈ సినిమాకు ' విశ్వనాథం అండ్ సన్స్' అనే -టైటిల్ ను ఫిక్స్ చేశారట. కథకు తగ్గట్టు- ఈ టైటిల్ పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే ఆ -టైటిల్ ను ఫిక్స్ చేసారని సమాచారం. త్వరలోనే ఈ సినిమా -టైటిల్ ను అఫీషియల్ గా ప్రకటించబోతున్నారట.

# విడుదలకు సిద్ధంగా అనుష్క ఘాటి



టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు- కొత్త లుక్ విడుదల చేశారు. విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు- గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.

# నటుడు ధర్మ మహేశ్‌పై కేసు నమోదు



'సిందూరం' (2023), 'డ్రింకర్ సాయి' చిత్రాల్లో కథానాయకుడిగా నటించిన ధర్మ మహేశ్ పై కేసు నమోదైంది. అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారంటూ మహేశ్, కుటుంబ సభ్యులపై నటుడి భార్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గచ్చిబౌలి మహిళా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. వరకట్నం వేధింపులకు సంబంధించి గతంలో ధర్మ మహేశ్‌కు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.


# హారర్ ప్రపంచంలోకి రష్మిక.. 'థామా'లో పాత్ర ఇదే!

ఇటు తెలుగుతో పాటు, అటు బాలీవుడ్‌లోనూ వరుస సినిమాలతో అదరగొడుతోంది రష్మిక. ఆయుష్మాన్ ఖురానాతో కలిసి ఆమె నటించిన హారర్ థ్రిల్లర్ 'థామా' . దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ విడుదల సమయాన్ని చిత్రబృందం ప్రకటించింది. ఈ దీపావళి కానుకగా అక్టోబరులో 'థామా'ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. అంతేకాదు, సినిమాలో కీలక పాత్రలు, వారి పేర్లను పరిచయం చేస్తూ పోస్టర్లు విడుదల చేసింది.మాడ్‌డాక్ సూపర్ నేచురల్ యూనివర్స్‌లో ఇప్పటికే అనేక చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. 'స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. కానీ, వాటికి పూర్తి భిన్నంగా 'థామా'ను తీర్చిదిద్దుతున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీని కొన్ని అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రూపొందిస్తున్నారు.




అయితే, ఇందులో ప్రేమే ముఖ్య కథాంశంగా ఉంటుందని బాలీవుడ్ టాక్. ఆయుష్మాన్ ఖురానా ఇందులో అలోక్‌గా కనిపించనుండగా, రష్మిక తడకా పాత్ర పోషిస్తోంది. ఇక నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా నటిస్తున్నారు.

## ఇండియా డే కవాతులో విజయ్



భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూయార్క్‌లో జరిగిన ది వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే కవాతుకు ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ హాజరై, గ్రాండ్ మార్షల్‌గా వ్యవహరించారు. ఈ వేడుకల్లో స్థానిక అమెరికన్స్‌తోపాటు, భారీ సంఖ్యలో ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. అక్కడి ప్రఖ్యాత ఎంపైర్ బిల్డింగ్ మూడు రంగుల విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. ఈ లైటింగ్‌ని స్విచ్చాన్ చేసి ప్రారంభించారు విజయ్ దేవరకొండ. అనంతరం ఆయన మాట్లాడుతూ"ఎంపైర్ స్టేట్ బిల్డింగ్‌పై మన మూడు రంగులు చూడటం ఎంతో సంతోషాన్ని కలిగించింది. ప్రవాస భారతీయ సోదరులు మన దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నారు. దేశం కోసం వీళ్లు చేస్తున్న ప్రయత్నం చూస్తుంటే గర్వంగా ఉంది. మన పెద్దల త్యాగాలు, వారి కృషి కారణంగానే మనందరం ఇంత ఆనందంగా జీవించగలుగుతున్నాం" అంటూ స్వాతంత్ర్య సమర యోధుల్ని గుర్తు చేసుకున్నారు.

# ఇంటివాడు కాబోతున్న గాయకుడు సిప్లిగంజ్
## ప్రేమికురాలు హరిణిరెడ్డితో నిశ్చితార్థం



బిగ్ బాస్ సీజన్ 3 విజేత, 'నాటు-నాటు-' పాటతో ఆస్కార్ వేదికపై తెలుగు పాటను నిలబెట్టిన గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేమికురాలు హరిణి రెడ్డితో ఇటీవల నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎప్పుడూ తన వ్యక్తిగత విషయాలను అభిమానులతో పంచుకుంటూ కనిపించే రాహుల్ ఈసారి మాత్రం తన నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఎటువంటి అధికారిక ప్రకటన చేయకపోయిన, వారికి సంబంధించిన ఒక ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఇది వెలుగులోకి వచ్చింది.ఫొటోలో రాహుల్, హరిణి రెడ్డి కలర్ ఫుల్ డ్రెస్సుల్లో మెరిసిపోయారు. రాహుల్ పాస్టెల్ లావెండర్ షేర్వానీలో రాయల్ లుక్‌లో కనిపించగా, హరిణి ఆరెంజ్ కలర్ లెహంగాను ధరించి తళుక్కుమంది. ఈ జంటని చూసిన వారంతా కూడా చూడముచ్చటగా ఉందంటు-న్నారు. మరి పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే దానిపై క్లారిటీ- రావలసి ఉంది. హరిణి రెడ్డి గురించి ఇంకా పూర్తి సమాచారం లేనప్పటికీ, ఆమె కూడా టాలీవుడ్ ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తిగానే భావిస్తున్నారు. యాంకర్ విష్ణుప్రియ, సింగర్ నోయల్, స్రవంతి చొక్కారపు, గీతా మాధురి, అరియానా, సన్నీ, జబర్దస్త్ రోహిణి, కరుణ భూషణ్ వంటి పలువురు ఇండస్ట్రీ ప్రముఖులు ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ శుభవార్త బయటకు వచ్చాక, రాహుల్ అభిమానులు సోషల్ మీడియాలో కంగ్రాట్స్ చెబుతున్నారు. గతంలో రాహుల్ సిప్లిగంజ్.. అషూ రెడ్డితో ప్రేమలో ఉన్నారని జోరుగా ప్రచారం సాగింది. ఇప్పుడు వాటన్నింటికి పులిస్టాప్ పడింది. ఇక రాహుల్ ప్రస్తుతం సింగర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. 'మరిపాలే', 'బోనాలే', 'పెదవలే పడితేనా', 'ఊహలు గుసగుసలాడే', 'నాటు- నాటు-' వంటి ఎన్నో హిట్ సాంగ్స్‌తో యువతను అలరిస్తూ వస్తున్నాడు. పర్సనల్ లైఫ్‌లో కూడా గుడ్ న్యూస్ చెప్పి ఫ్యాన్స్‌ని ఖుషీ చేశాడు.